


ఎల్ఐసి వార్షికోత్సవ సంబరాలు

ప్రజాశక్తి-సూళ్లూరుపేట



సూళ్లూరుపేట పట్టణంలోని ఎల్ఐసి శాటిలైట్ ఆఫీస్ నందు 68వ వార్షికోత్సవ సంబరాలు సోమవారం ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా విచ్చేసిన డివిజనల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రవికుమార్ ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సంబరాలను ప్రారంభించారు. అనంతరం 68 వ వార్షికోత్సవ కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో శాటిలైట్ బ్రాంచ్ మేనేజర్ ఎస్.వి. అజయ్ బాబు, సూళ్లూరుపేట తాసిల్దార్ ఎస్. నరసింహారావు, లియాఫీ ప్రెసిడెంట్ పి.రాజారెడ్డి, సెక్రటరీ వి. విశ్వనాథ్, ట్రెజరర్ అయిత శ్రీరామ్ కుమార్, డెవలప్మెంట్ ఆఫీసర్ శివయ్య పాల్గొన్నారు.

అనధికారిక క్వారీలపై పంజా

వైసిపి 'పెద్దాయనకు' ముడుపులు
గనుల శాఖ మాజీ ఎండీ వెంకటరెడ్డి పరారి
కుప్పం నియోజకవర్గంలో సిఎం ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి - కుప్పం

కుప్పం నియోజకవర్గంలో అనధికారిక క్వారీల తవ్వకందార్ల అంతు తేలుస్తానని వైసిపి హయాంలో సిఎం చంద్రబాబునాయుడు శ్రేణులకు భరోసా ఇచ్చారు.. చెప్పినట్లే అధికారంలోకి వచ్చిన వెంటనే అనధికారిక క్వారీల తవ్వకాలపై ప్రత్యేక దృష్టి పెట్టి విచారణ జరుపుతున్నారు. ఈ నేపథ్యంలోనే గనుల శాఖ మాజీ ఎండి వెంకటరెడ్డి పరారీలో ఉన్నట్లు సమాచారం. వైసిపి మాజీ మంత్రి అక్రమ తవ్వకందార్ల వద్ద ప్రతి ఏటా 50వేల నుంచి లక్ష వరకూ ముడుపులు తీసుకున్నట్లు తెలుస్తోంది. కుప్పం నియోజకవర్గంలోని శాంతిపురం మండలం ముద్దనపల్లె రెవెన్యూ పరిధిలో, సి. బండపల్లి పరిధిలో అక్రమంగా నిర్వహించిన క్వారీల విషయంలో అధికారులపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారని సమాచారం.

ముద్దనపల్లె రెవెన్యూలోని సర్వేనెంబర్ 144లో సుమారు 660 ఎకరాల విస్తీర్ణంలోని అడవిలో అక్రమంగా విలువైన గ్రానైట్ నిక్షేపాలు ఉన్నాయి. ఈ ప్రాంతంలో గత వైసీపీ ప్రభుత్వంలో సుమారు 30 మంది అక్రమంగా క్వారీలు నిర్వహించారని అధికారుల విచారణలో వెలుగు చూసింది. చిత్తూరు జిల్లాకు చెందిన వైసీపీకి చెందిన ఓ మాజీ మంత్రి అనుచరులు అక్రమంగా లక్షల లక్షల రూపాయలు వసూలు చేసి అక్రమంగా క్వారీలు నిర్వహించుకోవడానికి అనుమతులు ఇచ్చారని ఆరోపణలు ఉన్నాయి.



ముద్దనపల్లె వద్ద అనధికారిక క్వారీలు

అక్రమ క్వారీలు నిర్వహిస్తున్న వారు ప్రతి సంవత్సరం రూ. 50 వేల నుండి లక్ష రూపాయల వరకు ఆ వైసీపీ పెద్దాయనకు ముడుపులు చెల్లించుకున్నారని, ఇంత అక్రమ వ్యవహారాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా సైలెంట్ గా ఉండిపోయారని కుప్పం నియోజక వర్గం ప్రజలు చంద్రబాబు నాయుడుకు సమాచారం ఇచ్చారు. ఈ వ్యవహారం గురించి అప్పట్లో చంద్రబాబు నాయుడుకు తెలిసినా వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండడంతో ఆ అక్రమ క్వారీలను అడ్డుకోలేక పోయారని తెలిసింది.

ఆంధ్రప్రదేశ్ లో ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండటం, సీఎంగా చంద్రబాబు నాయుడు ఉండటంతో కుప్పం నియోజకవర్గంలోని అటవీ ప్రాంతంలో జరుగుతున్న అక్రమ గనుల వ్యవహారంపై దృష్టి సారించారు. అటవి ప్రాంతంలో వందల ఎకరాల అక్రమంగా క్వారీలు నిర్వహించినా అప్పటి ఆంధ్రప్రదేశ్ గనుల శాఖ మాజీ ఎండి వెంకట్ రెడ్డి ఆ అక్రమ క్వారీలు నిర్వహించిన అందరికీ క్లీన్ చిట్ ఇచ్చేశారని వెలుగు చూసింది. కుప్పం నియోజకవర్గానికి చెందిన ఓ వైసీపీ నాయకుడు మదనపల్లెలో కూడా అక్రమంగా క్వారీ నిర్వహిస్తున్నారని వెలుగు చూసింది. పలమనేరు నియోజకవర్గంలోని ఓ వైసీపీ నాయకుడు కూడా చిత్తూరు జిల్లా వ్యాప్తంగా అక్రమంగా క్వారీలు నిర్వహిస్తున్నారని వెలుగు చూసింది. సొంత జిల్లాలోనే అక్రమంగా నిర్వహిస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడంతో సీఎం చంద్రబాబు నాయుడు వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారని తెలిసింది.

ఆంధ్రప్రదేశ్‌లో వరదల్లో దెబ్బతిన్న ప్రాంతాల గురించి, వరదబాధితుల గురించి వివరాలు సేకరిస్తున్న సీఎం చంద్రబాబు ఇదే సమయంలో కుప్పం నియోజక వర్గంతో పాటు చిత్తూరు జిల్లాలో అక్రమంగా నిర్వహించిన క్వారీల విషయంలోనూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో సంబంధిత అధికారులు హడలిపోయారని తెలిసింది. ఆంధ్రప్రదేశ్ గనుల శాఖ మాజీ ఎండీ వెంకటరెడ్డి పరారిలో ఉండటంతో ఆయన చిక్కితేనే కుప్పం వ్యవహారంలో కూడా ఓ క్లారిటీ వస్తుందని సంబంధిత అధికారులు అంటున్నారు.

రాజీవ్ నగర్‌లో సా..గుతున్న విచారణ

- లబ్ధిదారులు లేకుండానే నివేదికలు
- పారదర్శకంగా లేదన్న 'సిఐటియు'

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

రాజీవ్ నగర్ భూ అక్రమాల సమగ్ర సర్వే, విచారణ కొనసాగుతూ ఉంది. రాజీవ్ నగర్ లో గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూ అక్రమాల భాగోతాన్ని బట్టబయలు చేయడమే లక్ష్యంగా మొత్తం 54 మంది రెవెన్యూ అధికారులు 25 బందాలుగా విడిపోయి సోమవారం సర్వే, విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా రాజీవ్ నగర్ లోని వివాదాస్పద ప్రాంతాల్లోని స్థలాల్లో ప్రస్తుత పరిస్థితులు ఏంటి? ఆ స్థలాలు ఎవరి ఆధీనంలో ఉన్నాయి..? గహాలు నిర్మించుకున్నారా..? లేకుంటే ఖాళీగా ఉంచారా..? అన్న ధోరణిలోనే విచారణ అధికారులు సర్వే చేసినట్లు తెలుస్తోంది. ఆ నివేదికలను ఆర్డీవో కార్యాలయం తరలించి పూర్వపు రికార్డులతో పరిశీలించి తదుపరి తప్పొప్పులపై ఓ నిర్ధారణకు రానున్నట్లు సమాచారం. అయితే రాజీవ్ నగర్ భూ అక్రమాల సమగ్ర సర్వే, విచారణ పారదర్శకంగా జరగలేదని



రాజీవ్‌నగర్‌లో కొనసాగుతున్న విచారణ

సిఐటియు నాయకులు విమర్శించారు. సర్వే అధికారుల కేంద్రానికి వెళ్లి విచారణ జరుగుతున్న తీరును సిఐటియు నాయకులు అంగేరి పుల్లయ్య, పెనగడం గురవయ్య ఆక్షేపించారు. లబ్ధిదారులు లేకుండానే అధికారులు విచారణ ఎలా చేస్తారని ప్రశ్నించారు. రాజీవ్ నగర్ లో నివసిస్తున్న వారిలో అత్యధికులు పేదలేననీ, పొద్దు పోయేవరకు కష్టపడితే గాని వారు ఇళ్లకు రాలేరనీ, ఇలాంటి పరిస్థితుల్లో ముందస్తు సమాచారం లేకుండా అధికారులు ఎలా విచారణ చేపడతారని నిలదీశారు. 2007 నుంచి ఇప్పటివరకు రాజీవ్ నగర్ లో జరుగుతున్న అవినీతి రెవెన్యూ అధికారులకు తెలియదా..? అవినీతిలో రెవెన్యూ అధికారుల హస్తం లేదా..? అంటూ ప్రశ్నించారు. వారి ప్రమేయం లేకుండానే రాజీవ్ నగర్ లో ఒకే ప్లాటుకు మూడేసి పట్టాలు, ఎంజాయ్ మెంట్ సర్టిఫికెట్లు, విద్యుత్ సర్వీసులు వచ్చాయా అంటూ నిలదీశారు. ముందు రాజీవ్ నగర్ కు అనుబంధంగా పనిచేసిన పూర్వపు రెవెన్యూ అధికారులపై విచారణ జరిపితే రాజీవ్ నగర్ అవినీతి చిట్టా అంతా బయటపడుతుందని సూచించారు. ఇదిలా ఉంటే రాజీవ్ నగర్ లో సుమారు 5400 ఇంటి స్థలాలపై విచారణ చేపట్టాల్సి ఉంది. అయితే సర్వే అనుకున్నంత సజావుగా సాగకపోవడంతో మంగళవారం కూడా విచారణ చేయనున్నట్లు శ్రీకాళహస్తి ఆర్డిఓ రవిశంకర్ రెడ్డి తెలిపారు.

తుడా టవర్స్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

తిరుపతి టౌన్ : తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రాయల చెరువు రోడ్డు లో నిర్మిస్తున్న తుడా టవర్స్ నిర్మాణ పనుల్లో వేగం పెంచి, గడువులోపు పూర్తి చేయాలని తుడా ఉపాధ్యక్షురాలు, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరంలోని రాయల్ చెరువు రోడ్ లో నిర్మిస్తున్న తుడా టవర్స్, బాబు జగ్జీవన్ రామ్ పార్కు, శ్రీనివాసపురం వద్ద గల పార్కును, సూరప్పకశం తుడా లేఔట్ ను, విమానాశ్రయం మార్గంలో సుందరీకరణ పనులను సోమవారం పరిశీలించారు. గ్రౌండ్ ఫ్లోర్ తో పాటు 13 అంతస్థులతో తుడా టవర్స్ ను నిర్మిస్తున్నామని, అందులో రెండు అంతస్థుల్లో వాణిజ్య సముదాయాలకు, మూడు అంతస్థులు ఆఫీస్ ల వినియోగానికి, మిగిలిన అంతస్థుల్లో నివాస యోగ్యంగా నిర్మిస్తున్నామని ఇంజినీర్లు వివరించారు. సూపరింటెండెంట్ ఇంజినీర్ కష్ణారెడ్డి, ఈఈ రవీంద్ర, డి.ఈ. బాషా, ఉద్యానవన శాఖాధికారి మాలతి, ఏ.ఈ.షణ్ముగం, ఏ.పి.ఓ సూర్య నారాయణ ఉన్నారు.



భూ సమస్యలే అధికం

- కలెక్టరేట్‌కు క్యూకట్టిన ప్రజానీకం
- జిల్లావ్యాప్తంగా నిరసన అర్జీలపర్వం


ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తిరుపతి జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదికకు పెద్ద సంఖ్యలో హాజరై అర్జీలను ఇచ్చారు. అత్యధికంగా భూ సమస్యలపైనే వచ్చాయి. సత్యవేడు నియోజికవర్గ పరిధిలోని బత్తల వళ్లం గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో కలెక్టరేట్ ముందు బైఠాయించి నిరసన తెలిపారు. పోలీసులు కలగజేసుకొని వారిలో కొంత మందిని అర్జీ ఇవ్వడానికి కలెక్టర్ వెంకటేశ్వర్ వద్దకు పంపారు. నిత్యవసరాల ధరలను తగ్గించాలని కోరుతూ సిపిఐ పార్టీ రాష్ట్ర నేత హరినాథరెడ్డి, జిల్లా కార్యదర్శి మురళి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. జిల్లా నలుమూలల నుండి ప్రజలు వారి వారి సమస్యలపై అర్జీలు ఇవ్వగా, అందులో ఎన్నిసార్లు ఇలా అర్జీలు ఇచ్చినా ఫలితం లేదని కొందరు 'ప్రజాశక్తి'తో వాపోయారు.

ఆరు లక్షలు అడుగుతున్నారు : డి.మునిక్రిష్ణయ్య



ఏపిఐఐసి స్వాధీనం చేసుకున్న తన భూమికి సంబంధించి పరిహారం ఇవ్వకుండా గత ఏడేళ్లుగా ఇబ్బందులు పెడుతున్నారని కొటాల గ్రామ మాజీ సర్పంచి డి.మునిక్రిష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. అర్జీ ఇచ్చే సమయంలో కలెక్టర్ పక్కనే ఉన్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నరసింహులును చూపి ఈయనే ఆరు లక్షలు ఇవ్వాలని ఇబ్బందులు పెడుతున్నారని కుండ బద్దలు కొట్టినట్లు చెప్పారు. దీంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ న్యాయం చేస్తానని చెప్పారు.



స్వాధీనంలోని భూమి కబ్జాకు యత్నం

గత 25 ఏళ్ళుగా వడమాలపేట మండలంలో తన ఆధీనంలో ఉన్న భూమిని కబ్జా చేయ్యడానికి గణేష్ అనే వైద్యుడు ప్రయత్నిస్తున్నాడని కలెక్టర్‌కు మాజీ ఎస్వీ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమణయ్య వినతి ఇచ్చారు. నెలలుగా పరిష్కారం కోసం తిరుగుతున్నానని, ఇటీవల అధికారులు మారిపోవడంతో తన సమస్య మళ్ళీ మొదటికి రావడంతో కలెక్టర్‌కు అర్జీ ఇవ్వగా జిల్లా ఎస్పీకి రెఫర్ చేశారని చెప్పారు.

మా భూమిని మాకిప్పించండి



1960 సంవత్సరం నుండి నూతన జిల్లా పరిధిలోని ఓవలగుంట చేలును ఆధారం చేసుకోని మా పెద్దలు అందరం కలిసి వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, 2008లో కల్కి గ్రామీణ అభివృద్ధి సంస్థ తమ గ్రామ ప్రజలు, పెద్దల సమక్షంలో ఆశ్రమానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం అద్దె ప్రతిపాదికన భూములను తీసుకోన్నారని గ్రామస్థుడు బాలరాజు కలెక్టర్‌కు వినతి ఇచ్చారు. అయితే గ్రామానికి ఆనుకొని ఉన్న బీడు సర్వే నెంబర్ 7లోని 148.95, 6,8,9లోని దాదాపు 300 ఎకరాల భూమిని అటవీశాఖ అధికారులు ఎవరికో కట్టబెట్టడానికి ప్రయత్నిస్తున్నారని అనుమానం వ్యక్తం చేశారు. భూములను వెనక్కు ఇప్పించాలని కలెక్టర్‌ను కోరారు.

జీవకోనలో సమస్యలు పరిష్కరించండి

జీవకోనలోని రాజీవ్‌గాంధీ కాలనీ మెయిన్‌రోడ్డులో కాల్వ వంకరటింకరగా కట్టారని, వచ్చేపోయే వాహనాలు కాల్వలో పడి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని మజీద్ ఏ మహ్మదీయ ముత్తవల్లి రఫీ హిందూస్థాని ఫిర్యాదు చేశారు.

కరకంబాడి పంచాయతీ అవినీతి నిగ్గుతేల్చండి

రేణిగుంట : కరకంబడి పంచాయతీ పరిధిలో సుమారు రెండు కోట్ల రూపాయల అవినీతి జరిగిందని, ఇంటి పన్నుల పేరుతో ఈవో రామాంజనేయులు రెడ్డి లంచాలు తీసుకున్నారని మాజీ వార్డు సభ్యురాలు సత్య శ్రీ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శ్రీకాళహస్తి డిఎల్‌పిఒ సోమవారం కరకంబాడి పంచాయతీకి వచ్చి విచారణ చేపట్టారు. జులై 29న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేపట్టిన నేపథ్యంలో సోమవారం విచారణ జరిగింది. పూర్వపు పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులురెడ్డి, ప్రస్తుత పంచాయతీ కార్యదర్శి, ఫిర్యాదురాలు ఎస్.సత్యశ్రీ సమక్షంలో విచారించారు. లంచాలు ఎవరెవరి దగ్గర నుంచి తీసుకున్నది పేర్లతో సహా సత్యశ్రీ వివరించారు.





ఫిర్యాదులు గడువులోపు పరిష్కరించాలి : కలెక్టర్

'మీకోసం- ప్రజా సమస్యల పరిష్కార వేదిక'కు వచ్చిన ఫిర్యాదులు గడువులోపు పరిష్కరించాలని కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ఆదేశించారు. రీ ఓపెన్ చేసిన ఫిర్యాదులపై కలెక్టర్ సమీక్షించి దిశానిర్దేశం చేశారు. డి ఆర్ ఓ పెంచల్ కిషోర్, డిప్యూటీ కలెక్టర్లు రామ్మోహన్, దేవేంద్ర రెడ్డి, నరసింహులు పాల్గొన్నారు. రెవెన్యూ శాఖ నుంచి అత్యధికంగా 146 అర్జీలు రావడం గమనార్హం.

గిరిజన కాలనీ స్మశానానికి దారి ఏర్పాటు చేయాలి: సిఐటియు

ప్రజాశక్తి-సూళ్లూరుపేట

తిరుపతి జిల్లా దొరవారి సత్రం మండలం శ్రీధరమల్లి గ్రామంలో ఉన్న కుమ్మరి కండ్రిగ గిరిజన కాలనీలో స్మశానానికి వెళ్లడానికి దారిని ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు డిమాండ్ చేశారు. నాయకులతో కలిసి సూళ్లూరుపేట రెవెన్యూ డివిజన్ అధికారికి కుమ్మరి కండ్రిగ గిరిజన కాలనీ వాసులు వినతి పత్రాన్ని సోమవారం సమర్పించారు. గిరిజన కాలనీలో కనీస సౌకర్యాలు లేక గిరిజనులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, గిరిజన కాలనీ నుండి శ్రీధన మల్లికి రావడానికి మట్టి రోడ్డులో గుంతలు ఏర్పడి వాహనాలు రావడానికి అవస్థలు పడుతున్నామని, అత్యవసర పరిస్థితుల్లో 108 వంటి వాహనాలు వచ్చే పరిస్థితి లేదని, పిల్లలు స్కూల్ కి వెళ్లలేకపోతున్నారని వాపోయారు. స్మశానానికి వెళ్లడానికి దారి లేక పంట పొలాల్లో నుంచి వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటియు మండల కార్యదర్శి కే.లక్ష్మయ్య పాల్గొన్నారు.

కోర్టు ఆదేశాలు అమలు చేయాలి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి జియో పరిశ్రమ స్థాపనకు భూములు కోల్పోయిన రైతులకు పరిహారం కాకుండా ఎక్స్ గ్రేషియా కావాలని ఏర్పేడు మండలం వికతమాల రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం బాధిత రైతులు ఆర్డీవో రవిశంకర్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. కోర్టు ఆదేశాల మేరకు పూర్తి స్థాయి పరిహారం(చెట్టు, పుట్ట, బావి, బోరుకు కూడా) అందించాలని డిమాండ్ చేశారు.కరీముల్లా, వెంకటముని, రమేష్, చలపతి, మురుగప్పన్ పాల్గొన్నారు.

భక్తి ముసుగులో భూకబ్జాను అడ్డుకుందాం : సిఐటియు

ప్రజాశక్తి-సూళ్లూరుపేట

సూళ్లూరుపేట సమీపంలో తడ మండలం కొండూరు గుంట భూములను దొంగ బాబా కబ్జా చేసినందుకు దానిని భూ పరిరక్షణ చేయాలని కొండూరమ్మ భూ పరిరక్షణ కమిటీ, సిఐటియు సంయుక్తంగా సూళ్లూరుపేట రెవెన్యూ డివిజన్ ఆఫీస్ దగ్గర సోమవారం ధర్నా చేశారు. భక్తి ముసుగులో కోట్ల విలువ చేసే భూమిని దొంగ బాబా కబ్జా చేశారని కొండూరు గ్రామ ప్రజలు సిఐటియు నాయకులతో కలిసి అడ్డుకున్నారు. దొంగబాబా అక్రమంగా నిర్మించిన కట్టడాలను తొలగించాలని ఆర్‌డిఒ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా సిఐటియు కార్యదర్శి వందవాసి నాగరాజు, సూళ్లూరుపేట మండల కార్యదర్శి కే.లక్ష్మయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



నాయకులు వి.నాగరాజు ఆధ్వర్యంలో నిరసన

మా జీవనాధారాన్ని నిలబెట్టాలని వినతి

తిరుపతి (మంగళం) : గత 26 ఏళ్లుగా తిరుమలకు వెళ్లే శ్రీవారి మెట్టు మార్గాన్ని నమ్ముకుని చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, అర్థం లేని సాకులు చూపి తమ పొట్టకొట్టొద్దని శ్రీవారి మెట్లు వ్యాపారుల సంఘం సభ్యులు సోమవారం డిఆర్ఓ పెంచలకిషోర్‌కు వినతిపత్రం ఇచ్చారు. డిఆర్ఓకు అర్జీలు ఇచ్చిన వారిలో సిఐటియు జిల్లా కార్యదర్శి జయచంద్ర, తిరుచానూరు మాజీ ఎంపిటిసి సుమన్, శ్రీవారి మెట్లు వ్యాపార సంఘం అధ్యక్షులు చిట్టిబాబు, కార్యదర్శి లోకనాథం, గిరిధర్ పాల్గొన్నారు.

షిఫ్ట్ ఆపరేటర్ల వేతనాలు పెంచాలి

- రిలే నిరాహారదీక్షలు ప్రారంభం
- 5న సిఐటియు ఆధ్వర్యంలో భారీ ధర్నా

ప్రజాశక్తి - తిరుపతి సిటి

షిఫ్ట్ ఆపరేటర్ల వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఎస్‌పిడిసిఎల్ కార్యాలయం ఎదుట విద్యుత్ కాంట్రాక్టు వర్కర్స్ రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ప్రభుత్వం దిగిరాని పక్షంలో 5న గురువారం భారీ ధర్నా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి మాట్లాడుతూ విద్యుత్ కాంట్రాక్టు కార్మికులకు ప్రమోషన్లు ఇచ్చినా, వేతనాలు పెంచకపోవడం దారుణమన్నారు. వాచ్‌మెన్‌లను షిఫ్ట్ ఆపరేటర్లుగా మార్చినా, వాచ్‌మెన్ వేతనాలే ఇస్తుండటం బాధాకరమన్నారు. పాత షిఫ్ట్ ఆపరేటర్లతో సమానంగా 28వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. టిడిపి కూటమి అధికారంలోకి వచ్చి 70 రోజులైనా కనీసం క్షేత్రస్థాయిలో సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. జగన్ బంధువు విశ్వేశ్వరకు, షిరిడి సాయి కంపెనీలకు కాంట్రాక్టులు ఇచ్చి కోట్లు దండుకున్నారని విమర్శించిన చంద్రబాబు, అదే కాంట్రాక్టర్ చేత స్మార్ట్ మీటర్లు అమర్చే పనిని చేస్తుండటం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో అదానీ డిస్కమ్, అంబానీ డిస్కం, షిరిడి సాయి డిస్కంగా మారిపోయినా ఆశ్చర్యపడాల్సిన పనిలేదని ఎద్దేవా చేశారు. ఎస్పీడీసీఎల్ పర్మనెంట్ ఉద్యోగుల సంఘం నాయకులు శివప్రసాద్ రెడ్డి, విద్యుత్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు డి. కుమార్, ప్రసాద్, నూర్ భాషా, మురళి పాల్గొన్నారు.



డిస్కం వద్ద విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల రిలేదీక్ష

తిరుమల లడ్డూ పై ఆంక్షలు ఎత్తేయాలి

తిరుపతి టౌన్ : తిరుమల లడ్డూలపై ఆంక్షలు ఎత్తివేయాలని టిటిడి ఉద్యోగ కార్మిక సంఘాల గౌరవాధ్యక్షులు కందారపు మురళి ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. టీటీడీ ఈఓ శ్యామలరావు, అడిషనల్ ఈఓ వెంకయ్య చౌదరిలు తిరుమల లడ్డూపై ఆంక్షలు విధిస్తూ చేసిన ప్రకటన అర్థం లేనిదని, తక్షణం ఈ ఆంక్షలను ఎత్తివేయాలని విజ్ఞప్తి చేశారు. తిరుమల ఆలయానికి భక్తుల తాకిడి విపరీతంగా పెరిగిందని, కరోనా తర్వాత లక్షల సంఖ్యలో భక్తులు పోటెత్తుతున్నారని, అనేకమంది దర్శనం కాకుండానే అఖిలాండం వద్ద మొక్కు తీర్చుకొని వెనక్కు వెళుతూ, లడ్డు ప్రసాదాన్ని తమ వెంట తీసుకుని వెళ్లి బంధువులకు, స్నేహితులకు పంచి పెడుతున్నారన్నారు. పెద్ద సంఖ్యలో లడ్డూల కొనుగోలును నియంత్రించడానికి విధివిధానాలు రూపొందించాలి మినహా ఆధార్ కార్డుకు రెండు లడ్డులే అని పరిమితి విధించడం సమంజసం కాదని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు. సాధారణ ప్రజానీకానికి లడ్డూల్ని దూరం చేయడం అంటే బ్లాక్ మార్కెటింగ్ ను ప్రోత్సహించడమేనని ఆయన ఆ ప్రకటన విమర్శించారు.

6న ఖాళీ టిన్‌ల విక్రయానికి సీల్డ్ టెండర్ల ఆహ్వానం

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు ఇతర అనుబంధ ఆలయాల్లో నెయ్యి, నూనె, జీడిపప్పు ప్యాకింగ్‌కు వినియోగించిన ఖాళి టిన్‌లు సీల్డ్ టెండర్లను టీటీడీ ఆహ్వానిస్తోంది. టెండర్ పొందిన వారు టీటీడీ వినియోగించిన ఖాళి టిన్‌లు సేకరించవచ్చు. తిరుపతిలోని హరేకష్ణ రోడ్డులో గల మార్కెటింగ్ (వేలం) కార్యాలయంలో సీల్డ్ టెండర్లు సెప్టెంబరు 6వ తేదీ మధ్యాహ్నం 3 గంటలలోపు అందజేయవలెను. ఇతర వివరాలకు మార్కెటింగ్ (వేలం) కార్యాలయాన్ని 0877-2264429 నంబరులో సంప్రదించగలరు.

ఘనంగా పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - యంత్రాంగం

తిరుపతి జిల్లావ్యాప్తంగా డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. అన్నదానాలు, రక్తదానాలు, మొక్కలు నాటే కార్యక్రమాలను జనసేన శ్రేణులు చేపట్టారు. అయితే రామచంద్రాపురం మండలం అనుప్పల్లిలో అపశ్రుతి చోటు చేసుకుంది. గోపి, మధు బ్యానర్ కట్టే ప్రయత్నంలో విద్యుత్ తీగలకు తగిలి కింద పడిపోయారు. వీరిలో గోపి మృతిచెందగా, మధు రుయాలో చికిత్స పొందుతున్నారు.

తిరుపతిలోని 12, 17, 3 వార్డుల అధ్యక్షులు మేమకుమార్, రుద్రకిషోర్, మనోజ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అన్నదానం, మొక్కలు నాటారు. జనసేన ఇన్‌ఛార్జి కిరణ్‌రాయల్ హాజరయ్యారు. స్విమ్స్‌లో మంజునాథ్ హోటల్ భవన్ ఛైర్మన్ సాని శ్రీనురాయల్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని నిర్వహించినట్లు సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ తెలిపారు. ముఖ్య అతిథిగా తిరుపతి ఎంఎల్ఎ ఆరణి శ్రీనివాసులు హాజరయ్యారు. నటన రంగంలో బాలకృష్ణ 50 ఏళ్లు పూర్తి చేసుకోవడం, పవన్‌కల్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని శ్రీకాళహస్తిలో మిన్నల్ రవి, డాక్టర్ ఎం.ఉమేష్‌రావు, నెమళ్లూరు బుజ్జి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. గూడూరులో లీగల్‌సెల్ ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్‌రావు ఆధ్వర్యంలో పొట్టిశ్రీరాములు పార్కులో క్లీన్ ఆంధ్రా..గ్రీన్ ఆంధ్రా చేపట్టారు. వాకాడులో రౌతు శివకోటి ఆధ్వర్యంలో పిల్లర్ సెంటర్ వద్ద రక్తదాన శిబిరం నిర్వహించారు. పిచ్చాటూరులో జనసేన అధ్యక్ష ఉపాధ్యక్షులు దేవప్రశాంత్, దూలినేని ప్రేమ్‌బాబు ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద పేదలకు అన్నదానం చేశారు. యర్రావారిపాలెంలో జనసేన జిల్లా కార్యదర్శి కలప రవి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. సత్యవేడులో మండల అధ్యక్షులు రూపేష్‌రాయల్ ఆధ్వర్యంలో ఆస్పత్రిలో పండ్లు, బ్రెడ్డు పంచిపెట్టారు. వరదయ్యపాలెంలో మండల అధ్యక్షులు అంబటి చిరంజీవి యాదవ్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోట వినుత ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సామాజిక కార్యక్రమాలు చేపట్టారు.



కేక్ కట్ చేస్తున్న వినుత

అనుప్పల్లిలో అపశ్రుతి

రామచంద్రాపురం : రామచంద్రాపురం మండలం అనుప్పల్లిలో పవన్‌కల్యాణ్ పుట్టినరోజు పురస్కరించుకుని బస్టాండ్ సమీపంలో ఫ్లెక్సీ కడుతూ ఇద్దరు యువకులు బత్తల గోపి (38), బొడ్డు మధు విద్యుత్ షాక్‌కు గురయ్యారు. ఇద్దరూ రోడ్డుపై పడిపోయారు. వీరిని హుటాహుటిన ప్రైవేట్ వాహనంలో ఆస్పత్రికి తరలిస్తుండగా గోపి మృతిచెందాడు. బొడ్డ మధు రుయాలో చికిత్స పొందుతున్నారు. తలకు తీవ్రంగా గాయమయ్యింది. గాయపడిన వ్యక్తిని జనసేన ఎంఎల్ఎ ఆరణి శ్రీనివాసులు, చంద్రగిరి ఎంఎల్ఎ పులివర్తి నాని పరామర్శించారు. మృతుని కుటుంబాన్ని ఓదార్చారు. లక్ష రూపాయలు సాయం ప్రకటించారు. గాయపడిన వ్యక్తికి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను ఆదేశించారు. ఈ ఘటనలో అనుప్పల్లిలో విషాద వాతావరణం చోటు చేసుకుంది.



నివాళి అర్పిస్తున్న పులివర్తి నాని

డ్రగ్స్‌ను నిర్మూలించండి

ప్రజాశక్తి- తిరుపతి డెస్క్: తమ గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణ, డ్రగ్స్‌ను నిర్మూలించాలని ఏర్పేడు మండల సిఐ జయచంద్రను అంజిమేడు టిడిపి కార్యకర్తలు సోమవారం కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యానాది సోషల్ ఎలిమెంట్స్, డ్రగ్స్‌ను కంట్రోల్ చేయడానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. సానుకూలంగా స్పందించిన సిఐ జయచంద్ర మాట్లాడుతూ ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు సదస్సులు ఏర్పాటు చేయాలని హెడ్ కానిస్టేబుల్ రమణను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అంజిమేడు, ఏర్పేడు టిడిపి నాయకులు నిరంజన్, చెవిరెడ్డి గోపాల్ రెడ్డి, షేక్ మస్తానీ, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ



పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం

ప్రజాశక్తి- తిరుపతి డెస్క్: ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఎన్టీఆర్ భరోసా పింఛన్లను నారాయణవనం బీసీ కాలనీలో సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే పింఛను నాల్గు వేలకు పెంచిన ఘనత దక్కిందన్నారు. విజయవాడలో వరద ప్రాంతాల్లో చంద్రబాబు పర్యటించి బాధితులను ఆదుకోవడం ప్రశంసనీయమన్నారు. అనంతరం వృద్ధులకు, ప్రత్యేక ప్రతిభా వంతులు, వితంతువులకు, ఇతర పెన్షన్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే పింఛన్లు అందించి ఆప్యాయంగా పలక రించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చక్రాల కుర్చీ అందజేత

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : రాజనేని రామానాయుడు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంతరాసుపల్లికి చెందిన ప్రత్యేక ప్రతిభావంతుడు సుధీర్‌కు సోమవారం చక్రాల కుర్చీని ట్రస్టు ప్రతినిధులు అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ ట్రస్ట్ చైర్మన్ రాజనేని శ్రీనివాసులు నాయుడు ఆదేశాలతో గూడూరు రూరల్ మండలం సంతరాసుపల్లికి చెందిన బైనబోయిన వెంకటరమణయ్య, జ్యోతి కుమారుడు బైనబోయిన సుధీర్ అనారోగ్యంతో ఎలాంటి చలనం లేకుండా మంచా నికే పరిమితమయ్యాడు. చక్రాల కుర్చీ కావాలని రాజనేని రామానాయుడు ఛారి టబుల్ ట్రస్ట్ విన్నవించుకోగా చైర్మన్ రాజనేని శ్రీనివాసులు నాయుడు చక్రాల కుర్చీ అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ కార్యదర్శి పేపర్ అమరయ్య నాయుడు, ట్రస్టు ప్రతినిధి బాబు పాల్గొన్నారు.

ఎస్ఐకి సన్మానం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన టి ఓబయ్యను పుత్తూరు పట్టణ టిడిపి అధ్యక్షుడు గాలి జీవరత్నం నాయుడు ఆధ్వర్యంలో సోమవారం పుత్తూరు పట్టణ టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. పుత్తూరు పట్టణంలో ప్రజల ప్రశాంతతను కాపాడటంలో ఎస్ఐ తనదైన శైలి చూపిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు పట్టణ టిడిపి ప్రధానకార్యదర్శి ఎన్ఎస్‌నరసాపల్, పుత్తూరు మున్సిపల్ మాజీ చైర్మన్ బీఆర్‌సుగుణాకర్, మాజీ వైస్ చైర్మన్ ఎ ఆనంద్, కౌన్సిలర్ శేఖావాని, టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు రావిళ్ల మాధవనాయుడు, టిడిపి నాయకులు బాబు నాయుడు, జి.బాబు, శేషు, జేసీబీ మాధవ, భరత్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

ఎస్వియు ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఓవియస్ రెడ్డి



నియామక పత్రం అందిస్తున్న విసి

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఫార్మసీ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ గా ఆచార్య ఓ విజయసారథి రెడ్డిని నియమిస్తూ ఎస్వియు ఇన్‌చార్జ్ ఉపకులపతి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు సోమవారం ఆయనకు ఉత్తర్వుల పత్రం అందించారు. ఈ సందర్భంగా ఓవియస్‌రెడ్డి మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు, సిబ్బంది సహకారంతో ఫార్మసీ కళాశాల అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా పలువురు ఆచార్యులు, పరిశోధకులు ఆయనకు అభినందనలు తెలిపారు.

వినతుల స్వీకరణ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని టిడిపి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ప్రజల నుండి సోమవారం వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు త్వరితగతిన అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరిస్తామన్నారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్క రించాలని అధికారులకు ఫోను ద్వారా తెలిపారు.

శివయ్య సేవలో నందమూరి రామకృష్ణ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: మాజీ ముఖ్యమంత్రి ఎన్టి రామారావు తనయుడు, టిడిపి నేత నందమూరి రామకృష్ణ సోమవారం శ్రీకాళహస్తీశ్వరాలయానికి విచ్చేశారు. ఆయనకు స్థానిక టిడిపి నేతలు ఘన స్వాగతం పలికి దర్శన ఏర్పాటు చేశారు. స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేద పండితులు ఆశీర్వచనాలు పలికి తీర్థ ప్రసాదాలు, జ్ఞాపికలు అందించారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ నాయుడు, చెంచయ్య నాయుడు, బాలాజీ పాల్గొన్నారు.

విద్యార్థులకు సిపిఆర్‌పై అవగాహన

ప్రజాశక్తి - క్యాంపస్ : విద్యాసంస్థల్లో విద్యార్థులకు, సిబ్బందికి ప్రాథమిక జీవిత మద్దతు, సాంకేతికతలను అందించేందుకు ఎస్ఎస్‌యు, వర్సిటీ హెల్త్ సెంటర్, మహిళా అధ్యయన విభాగం, శ్రీ పద్మావతి విశ్వవిద్యాలయం సహకారంతో సిపిఆర్ శిక్షణను డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ విభాగం సెమినార్ హాలులో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్వవిద్యాలయ విసి ప్రొఫెసర్ జీఎస్ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ ఒకరి ప్రాణాలను రక్షించడంలో సిపిఆర్ ప్రాముఖ్యతను వివరించారు. సిపిఆర్ ద్వారా వ్యక్తి ప్రాణాన్ని రక్షించొచ్చని, అందువల్ల సిపిఆర్ పై అవగాహన పెంచుకోవాలన్నారు. ముఖ్య వక్త ప్రొఫెసర్ వనజ, కార్డియాలజిస్ట్, తిరుపతి, గుండె ఆగిపోవడం, వాయుమార్గాలు అడ్డుకోవడం వంటి క్లిష్టమైన అత్యవసర పరిస్థితుల ప్రాముఖ్యతను వివరించారు. మరో వక్త డాక్టర్ వరుణ్, కార్డియాలజిస్ట్ ప్రాక్టికల్‌గా సిపిఆర్ ప్రక్రియతో కూడిన ప్రక్రియను వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆర్‌జె రమశ్రీ, డాక్టర్ పి నీరజ, ప్రొఫెసర్ రజనీకాంత శుక్లా, ఎస్.లత, దక్షిణామూర్తి శర్మ, కె.కాదాంబిని, డాక్టర్ బి బాలదత్తాత్రేయ, డాక్టర్ పి శ్వేత, డాక్టర్ ఎ చారుకేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి- తిరుపతి డెస్క్: ఏర్పేడు మండలంలోని చిందేపల్లి ఎస్టీ కాలనీ పేద పిల్లలకు దాతల సహకారంతో కొత్త దుస్తులను యువ నేస్తం అసోసియేషన్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. అధ్యక్షులు మునిశేఖర్, వినోద్ అందించారు. గిరిజనుల అభివృద్ధికి యువ నేస్తం అసోసియేషన్ ఎల్లప్పుడూ సహకరిస్తుందని, దాతలు మరింత ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ అరుణ, వాలంటీర్ మౌనిక పాల్గొన్నారు.

నివాస స్థలాల పరిశీలన

ప్రజాశక్తి-కోట : కోట మండలంలోని గోడలు పంచాయతీ పరిధిలో ఉన్న కొండమిట్టలో నివసిస్తున్న పలువురు గిరిజన కుటుంబాలకు నివాస స్థలాలను పంపిణీ చేయడానికి కోట తహశీల్దారు కలారి జయ జయ రావు స్థలాన్ని సోమవారం పరిశీలించారు. ఈ మేరకు గూడలి పంచాయతీ కొండమిట్టలో భూమి స్థలాన్ని జేసీబీ సాయంతో చదును చేయడాన్ని తహశీల్దారు జయ జయ రావు క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులైన గిరిజన కుటుంబాలకు నివాస స్థలాలు కేటాయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి తారతమ్యం లేకుండా జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. స్థానిక టిడిపి నాయకులు పలి మల్లు వెంకట కృష్ణారెడ్డి, లక్కు రఘునాథరెడ్డిలతో నివాస స్థలాల పంపిణీ పై చర్చించారు.

బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి: సిఐ

ప్రజాశక్తి -దొరవారిసత్రం : భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలంటే యువత విద్య పైనే దృష్టి పెట్టి చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా దూరంగా ఉండాలని నాయుడుపేట సిఐ సంగమేశ్వర రావు స్థానిక ఎస్ఐ అజయ్ కుమార్ లు సోమవారం దొరవారిసత్రం మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో సైబర్ క్రైమ్, డ్రగ్స్, ర్యాగింగ్, రోడ్డు ప్రమాదాలపై అవగాహనకల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ తిరుపతి జిల్లా ఎస్పీ,నాయుడుపేట డిఎస్పి ఆదేశానుసారం ఈ అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మంచి భవిష్యత్తు కావాలనుకుంటే తల్లిదండ్రుల పెట్టుకున్న నమ్మకానికి విద్యలో మంచి పునాదులు వేసుకుని చెడు అలవాట్లైన పలు రకాల సైబర్ క్రైమ్, మత్తు పదార్థాలకు లోను కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించారు.

సంఘమిత్రలకు పెండింగ్ జీతాలు చెల్లించాలి: సిఐటియు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : వివోఎల్, సంఘమిత్రలకు ఆరు నెలల పెండింగ్ జీతాలు చెల్లించాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ధనలక్ష్మి డిమాండ్ చేశారు. వడమాలపేట మండలం ప్రైవేట్ కళ్యాణ మండపంలో వివోఎల్, సంఘమిత్రల సమస్యలపై సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు వి నాగేశ్వరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సంఘ మిత్రల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మి, ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ వెంకటేష్ మాట్లాడుతూ సంఘమిత్రలకు పెండింగ్‌లో ఉన్న ఆరు నెలల జీతాలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాల పరిమితి సర్క్యులర్‌ను రద్దు చేయాలని, వివోఎల్‌కు, హెచ్ఆర్ పాలసీ ఇవ్వాలని, రాజకీయ వేధింపులను మానుకోవాలని కోరారు. అనంతరం అనారోగ్యంతో చనిపోయిన సంఘమిత్ర హేమలత కుటుంబానికి బీమా ద్వారా 50 వేల రూపాయలు చెక్కు పంపిణీ చేశారు. ప్రభుత్వానికి 200 రూపాయలు చెల్లించి ఈ బీమా పథకాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. సమస్యల పరిష్కారానికి ఈనెల 5వ తేదీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కలెక్టరేట్ల ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర జిల్లా కార్యదర్శి లక్ష్మి, చిత్తూరు జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు రాజశేఖర్, నాగరాజ్, శ్రీధర్, రమేష్, శ్రీదేవి, అరుణ, భారతి జిల్లాలకు సంఘమిత్రలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ధనలక్ష్మి

మరమ్మతులు చేయరా?

- పెచ్చులూడి శిథిలావస్థలో ఆర్‌టిసి భవనం
- భయాందోళనలో ప్రయాణికులు, కార్మికులు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరు బస్టాండు పెచ్చులూడి శిథిలావస్థకు చేరుకుంటోంది. చాలా కాలంగా ఇదే దుస్థితి నెలకొన్నా ఇటు పాలకులు, ఇటు అధికారులు పట్టించుకోలేదు. ఈ కారణంగా వర్షాలకు ఉరుస్తూ బస్టాండు ప్రాంగణంలో వర్షపు నీరు ప్రవహిస్తూ బస్టాండు ఆవరణ మడుగులా మారుతోంది. బయటి నుండి ప్రయాణికులు వచ్చేందుకు, వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. మరో వైపు పెచ్చులూడి ఎప్పుడు పై కప్పు ఎప్పుడు కూలుతుందో తెలియక ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు.



పైపెచ్చులూడి శిథిలావస్థకు చేరుకున్న ఆర్‌టిసి భవనం

పెచ్చులూడి శిథిలావస్థలో భవనం

పుత్తూరు ఆర్‌టిసి బస్టాండును 1985లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావు ప్రారంభించారు. ప్రారంభ సమయంలో 120 బస్సులు ప్రయాణికులకు సేవలు అందించేవి. ఆఆర్‌టిసి మంచి లాభాలతో నడుస్తున్న డిపో ఇప్పుడు 82 బస్సులకు తగ్గిపోయింది. కార్మికులకు, ప్రయాణికులకు పట్టణం మధ్యలో ఉన్న బస్టాండు సౌకర్యవంతంగా ఉంటోంది. అయితే కాల క్రమంలో ఈ బస్టాండు భవనంపై పెచ్చులు ఊడిపడుతూ శిథిలావస్థకు చేరుకుంది. బస్టాండు ప్రాంగణంలో ఎటు చూసినా పై కప్పు వర్షానికి ఉరుస్తోంది. ప్రయాణికులు కూర్చొంటున్న స్థలం నీటితో నిండి ఇబ్బందికరంగా మారింది. బస్టాండు ప్రవేశ దారి సైతం వర్షపు నీరు నిలిచిపోయి మడుగులా మారి ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారింది. బురదకు తోడు వర్షానికి తడిచి పెకప్పు పెచ్చులూడి ఏ సమయానికి ఊడి పడుతుందో తెలియక ప్రయాణికులు, కార్మికులు, ఉద్యోగులు భయాందోళనకు గురవుతున్నారు.

భయాందోళనలో ప్రయాణికులు, కార్మికులు

దాదాపు పుత్తూరు, నగరి, నారాయణ వనం, పిచ్చాటూరు, వడమాలపేట మండలాల ప్రజలు పట్టణానికి వివిధ పనుల నిమిత్తం బస్సుల్లో బస్టాండుకు వచ్చి తిరిగి ఇళ్లకు వెళ తుంటారు. దూర ప్రాంతాలకు వెళ్లేందుకు ఆర్‌టిసి బస్టాండు చాలా సులభంగా వుండడంతో బస్టాండు లోనే నిరీక్షిస్తుంటారు. అలాంటి బస్టాండు ఇప్పుడు పెచ్చులు ఊడి పోతున్నా అధికారులు కూడా పట్టించు కోవడంలేదు. మరో వైపు పట్టణంలో వున్న విద్యా సంస్థల్లో వేలాది మంది విద్యార్థులు ఆర్‌టిసి బస్సుల్లో ప్రయాణిస్తుంటారు. వేల మంది విద్యార్థులు సైతం అటు చిత్తూరు, కార్వేటినగరం, ఇటు తిరుపతి, రేణిగుంట, వడమాలపేట, నగరి ప్రాంతాల నుండి బస్సుల కోసం బస్టాండులో నిరీక్షిస్తుం టారు. విద్యార్థులు, ప్రయాణికులు, కార్మికులు పైపెచ్చులూడి పడి ఎప్పుడు ప్రమాదం ముంచుకొస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఆర్‌టిసి అధికారులు స్పందించి శిథిలావస్థకు చేరుకున్న భవనాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేసి మరమ్మతులకు గురైన చోట తొలగించి వెంటనే మరమ్మతులు చేయాలని లేని పక్షంలో ఆర్‌టిసి బస్టాండు ఎదుట ఆందోళన చేపడుతామని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

వినాయక చవితికి 'ఆన్‌లైన్'అనుమతి తప్పనిసరి : ఎస్‌పి

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: వినాయక చవితి ఉత్సవాలకు అనుమతి తప్పనిసరి అని ఎస్పీ సుబ్బారాయుడు తెలిపారు. జిల్లాలో వినాయక చవితి ఉత్సవాలు సమీపిస్తున్న తరుణంలో ఉత్సవ మండపాలు, పందిళ్లు ఏర్పాటు చేసే ప్రజల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సింగిల్ విండో విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చిన వివరాలను తెలిపారు. గతంలో వినాయక మంటపం ఏర్పాటు కోసం ప్రజలు అగ్నిమాపక శాఖ, పురపాలక శాఖ, విద్యుత్ శాఖ, పోలీసు శాఖల నుంచి నిరభ్యంతర పత్రం తీసుకోవలసి ఉండేదని, దీనికోసం ప్రజలు ఆయా శాఖల చుట్టూ తిరగవలసి వచ్చేది. ప్రజల సౌకర్యం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ సింగిల్ విండో క్లియరెన్స్ విధానాన్ని రూపొందించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ప్రజలు "7995095800 మొబైల్ నంబర్ కు వాట్సాప్ ద్వారా హాయ్ అని సందేశం పంపిస్తే చాలు' నిరభ్యంతర పత్రం కోసం అనుసరించవలసిన ప్రక్రియ మొత్తం వాట్సాప్ ద్వారా ప్రజల మొబైల్ ఫోన్ కు రిప్లై వస్తుందన్నారు.

అవాంఛనీయ ఘటనలకు ఉత్సవ కమిటీలదే బాధ్యత

శ్రీకాళహస్తి : గణేష్ ఉత్సవాల వద్ద బాణసంచా నిషేధమని, ఏదైనా అవాంఛనీయ ఘటనలు జరిగితే ఉత్సవ కమిటీలదే బాధ్యతని ఆర్‌డిఓ రవిశంకర్‌రెడ్డి, డిఎస్‌పి బిఎస్ మూర్తి తెలిపారు. సింగల్ విండో విధానం ద్వారా ఆన్లైన్లోనే అగ్నిమాపక, పురపాలక, విద్యుత్ శాఖల నుండి ఏకకాలంలో అనుమతినిస్తున్నట్లు చెప్పారు. అవాంఛనీయ ఘటనలు జరిగితే సంబంధిత కమిటీలే విచారణ ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. వన్ టౌన్ సిఐ గోపి, రూరల్ సీఐ రవి నాయక్ పాల్గొన్నారు.

'మాదక ద్రవ్యాలకు విద్యార్థులు బానిసలు కావద్దు..'

ప్రజాశక్తి - క్యాంపస్ : విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటికి బానిస అయి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని ఏపీ ఉమెన్స్ కమిషన్ చైర్ పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి పిలుపు నిచ్చారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, మహిళా అధ్యయన కేంద్రం, స్టూడెంట్ అఫైర్స్ సంయుక్త ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ శాఖ సమన్వయంతో సోమవారం వర్సిటీ ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో 'మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ అక్రమార్జన ప్రధాన ధ్యేయంగా, వివిధ మార్గాల ద్వారా మాదకద్రవ్యాల రవాణా జరుగుతూ, వయోభేదం లేకుండా ముఖ్యంగా విద్యార్థులను ఈ వ్యసనానికి బానిసలుగా చేస్తూ వారి బంగారు జీవితాలను నిర్వీర్యం చేస్తూ ఉండడం బాధాకరమని అన్నారు. ప్రభుత్వం మహిళా రక్షణకు అనేక చట్టాలను తీసుకువస్తూ, శిక్షలను కఠినతరం చేస్తున్నా విచక్షణారహితంగా మహిళలపై, పిల్లలపై దారుణమైన నేరాలు, ఘోరాలకు పాల్పడటానికి డ్రగ్స్ మహమ్మారి ప్రధాన కారణం అన్నారు. విద్యార్థులు మాదక ద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్య ధోరణిని వీడనాడాలని, మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టడానికి బాధ్యతాయుతమైన పాత్రను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. గౌరవ అతిథిగా విచ్చేసిన విశ్వవిద్యాలయ విసి ఆచార్య వెన్నెం ఉమ మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుర్వినియోగం, దానివల్ల కలిగే అనర్థాలపై ప్రతి ఒక్కరికీ సమగ్ర అవగాహన అవసరమన్నారు. విశ్వవిద్యాలయంలో డ్రగ్స్ రహిత వాతావరణాన్ని నెలకొల్పడానికి తమ సహకారం ఎల్లవేళలా అందిస్తామని తెలి పారు. గౌరవ అతిథి అడిషనల్ ఎస్‌పి రాజేంద్ర మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుర్వినియోగం దేశం పై ప్రతికూల ప్రభావాన్ని కలిగిస్తుందని, మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టాలంటే అన్ని స్థాయిల్లో అవగాహన అవసరమని అన్నారు. ప్రత్యేక అతిథిగా విచ్చేసిన డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ జానకిరామ్ మాట్లాడుతూ తల్లిదండ్రులు వారికి ఇచ్చిన స్వేచ్ఛను విద్యార్థులు దుర్వినియోగం చేసుకుంటూ, చెడు వ్యసనాలకు బాని సలవుతూ ఉజ్వల భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని, విద్యార్థులు స్నేహితుల ప్రలోభాలకు, చెడు స్నేహాలకు దూరంగా ఉండాలన్నారు. నైతిక విలువలు, సరైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్. రజని, స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ సి.వాణి, మహిళా అధ్యయన కేంద్ర సిబ్బంది, స్టూడెంట్ అఫైర్స్ డీన్ ప్రొఫెసర్ కాత్యాయని, విమెన్ సేఫ్టీ సెంటర్ డైరెక్టర్ ప్రొఫెసర్ సీతా కుమారి, స్కూల్ ఆఫ్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ సుజాతమ్మ, విశ్వ విద్యాలయ అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.




మహిళలను సన్మానిస్తున్న ఏపీ ఉమెన్స్ కమిషన్ చైర్‌పర్సన్

రవి మనోహరాచారి బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి -తిరుపతి సిటీ:

తిరుపతి పరిపాలన ఏఎస్పీగా రవి మనోహరాచారి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అలిపిరి పోలీస్ స్టేషన్ మిద్ది పైనున్న కార్యాలయంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈస్ట్ పోలీస్ స్టేషన్ సీఐగా, తిరుపతి డిఎస్పీగా గతంలో ఆయన విధులు నిర్వహించారు. సిఐడి డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న ఆయన ఉద్యోగోన్నతిపై తిరుపతి ఏఎస్పీగా సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు ఆయనని అభినందించారు.



ఘనంగా పోణకా దేవసేనమ్మ జన్మదినం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు కరణాలవీధిలో ఉన్న ప్రముఖ పారిశ్రామిక వేత్త పోణకా శివకుమార్ రెడ్డి నివాసంలో స్వచ్ఛాంధ్ర మాజీ చైర్ పర్సన్ పోణకా దేవసేనమ్మ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. పోణకా దంపతుల అభిమానులు, నాయకులు, ఉద్యోగులు కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ షంషీరా, ముని, సాయిలు మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం పాటుపడే దేవసేనమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పురపాలక సంఘం చైర్ పర్సన్‌గా ఆమె అభివృద్ధి పనులు చేశారని గుర్తు చేశారు. మళ్లీ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. అనంతరం గూడూరు ప్రాంతీయ ఏరియా ఆస్పత్రిలో రోగుల కు పండ్లు , రొట్టెలు పంపి ణీ చేశారు. గమళ్ల పాలెం ప్రాంతంలో ఉన్న మై ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న నిరాశ్రయుల వసతి గృహంలో అన్నదానం నిర్వహించారు. ఈ వేడుకల్లో దామోదర్ రాజు, వాసుదేవ రాజు, వనిత, ఇమ్రాన్, అశోక్, కబీర్, శివరాం, శ్రీరాం కుమార్, ప్రవీణ్, శ్రీనివాసులు, శ్యామ్, శివాభి చానెల్ సిబ్బంది పా ల్గొన్నారు.



పోణకా దేవసేనమ్మ పుట్టిన రోజు వేడుకలు నిర్వహిస్తున్న అభిమానులు

క్రైం న్యూస్

అక్రమ మద్యం స్వాధీనం

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ:

మండలంలోని చల్లమాంబాపురం పంచాయతీకి చెందిన ఎల్ పెరుమాళ్ తండ్రి లక్ష్మయ్య ఆర్ వీరాస్వామి తండ్రి చంగయ్య తంగేడు పురం బస్టాండ్ సమీపంలో 20 మద్యం బాటల్లో తీసుకెళుతుండగా బుచ్చినాయుడు కండ్రికకు చెందిన సబ్ ఇన్స్పెక్టర్ విశ్వనాథ నాయుడు తన సిబ్బందితో పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. ముందస్తు సమాచారం మేరకు తంగేడు పురం బస్టాండ్ వద్దకు చేరుకొని వారి నుండి 20 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్టు చేశారు. మద్యం బాటిల్ ఖరీదు 3,050 రూపాయలు వుంటుందని విశ్వనాథ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది నాగరాజు, రేగన్, సురేష్ పాల్గొన్నారు.

తిరుపతిలో దారుణం

భర్తను చంపిన భార్య, మామ

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: కుటుంబ గొడవలో కారణంగా భార్య భర్తను చంపిన ఘటన సోమవారం నగరంలో చోటు చేసుకుంది. స్థానికుల కథలు మేరకు కొర్లగుంటలో ఉంటున్న ముని టాక్సీ డ్రైవర్ గా జీవనం సాగిస్తున్నారు. తరచూ మద్యం తాగి భార్యతో గొడవ పడేవాడు. ఈ నేపథ్యంలో ఆదివారం ఆస్తి విషయంలో గొడవ చోటు చేసుకుంది. ఈ గొడవ కాస్త పెద్దది కావడంతో భార్య సుజాత, మామ కలిసి భర్త ముని గొంతు నులిమి హత్య చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి, పోస్టుమార్టం నిమిత్తం రుయాకు తరలించారు. ఈ మేరకు ఈస్ట్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : రూరల్ మండలంలోని తడుకు పంచాయతీ పరిధిలోని చంద్రప్ప నాయుడు కండ్రిగ గ్రామంలో డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా 'క్లీన్ ఆంధ్ర.. గ్రీన్ ఆంధ్ర..' అనే నినాదంతో టిడిపి సర్పంచ్ బొబ్బిలి వెంకటేష్ యాదవ్ సహకారంతో రోడ్డు పక్కన ఉన్న ముళ్ల చెట్లను జెసిబి సహకారంతో తొలగించి పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాల సమయంలో విష జ్వరాలతో ఆస్పత్రి పాలవుతున్న నేపథ్యంలో గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామని తెలిపారు.

గరుడ సేవకు ద్విచక్రవాహనాలు నిషేధం

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో: శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలలో శ్రీవారికి అత్యంత ప్రియమైన గరుడసేవ రోజున భారీగా విచ్చేసే భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని అక్టోబరు 8న టీటీడీ రెండు ఘాట్ రోడ్‌లలో ద్విచక్ర వాహనాల రాకపోకలను నిషేధించింది. ఈ సంవత్సరం తిరుమలలో వార్షిక బ్రహ్మోత్సవాలు అక్టోబరు 4 నుండి 12వ తేదీ వరకు అత్యంత వైభవంగా జరగనున్నాయి. అక్టోబర్ 8న ముఖ్యమైన గరుడ సేవ నిర్వహించనున్నారు. అక్టోబర్ 7న రాత్రి 9 గంటల నుండి అక్టోబర్ 9 ఉదయం 6 గంటల వరకు ఘాట్ రోడ్డులో ద్విచక్ర వాహనాలు అనుమతించరు.

'శ్రీరామ్ ఫైనాన్స్‌లో సరసమైన వడ్డీ రేట్లకు రుణాలు'

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ రాబోయే పండుగ సీజన్ కు ముందు కస్టమర్లకు సులభంగా సౌకర్యవంతంగా నిధులను అందజేసే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్‌లో 'జిత్నే సమయ్ కా లోన్ ఉత్నే కా హి బయాజ్' కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎలిజబెత్ వెంకట రామన్ మాట్లాడుతూ హాలిడే సీజన్ సమీపిస్తున్న నేపథ్యంలో కష్టమర్లకు సహాయకారిగా ఉంటుందని తెలిపారు.

ఎమ్మెల్యే నుండి కాపాడండి : మావిళ్లయ్య

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం: సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం నుండి తనను కాపాడాలని కెవిబిపురం మండలం శ్రీనివాసపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సి మావిళ్ళయ్య ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు, మంత్రి లోకేష్ లను వేడుకున్నారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ తన వంశపారపర్యంగా కెవిబిపురం మండలం, రాయపేడు గ్రామలెక్కదాఖలా 164/15లో 48 సెంట్లు భూమి కలిగి ఉన్నామన్నారు. దీన్ని తన తాత నుండి తన పేరుపై మ్యూటేషన్ చేయించుకుని, తన కుమారుడి పేరుపై మార్చుకున్నానని తెలిపారు. అయితే 2019లో తాను టీడీపికి ఓటు వేశానని, అప్పటి నుండి తనకు చెందిన స్థలాన్ని ఆయన అనుచరులైన జాన్సన్, శరత్, బసవయ్యలకు ఇప్పించాలని తరచూ గొడవలు చేస్తూ గత నెల ఆగస్టు 17న తమపై హత్యాయత్నం కేసు వేశారన్నారు. ఆ దాడులలో తన భార్య లక్ష్మీకాంతం, మనువడు వెట్టిమునివేలు గాయాలపాలయ్యారని, అక్కడి నుండి తప్పించుకుని పోలీసు స్టేషన్‌కు వెళ్లి కేసు పెట్టామన్నారు. తమ ప్రాణాలను కాపాడాలని వేడుకొన్నారు.

వైసిపి నాయకుడి తల్లికి నివాళి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : వడమాలపేట మండలం కాయం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు బాబురెడ్డి తల్లి ఆకస్మిక మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి రోజా సోదరుడు వై రాంప్రసాద్ రెడ్డి సోమవారం ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు, జెడ్‌పిటిసి సురేష్ రాజు పాల్గొన్నారు.

ఐసీయూలో పేషెంటు చేతికి పింఛన్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఆరోగ్యం క్షీణించి అత్యవసర చికిత్స పొందుతున్న రోగి చేతికి నేరుగా పెన్షన్ నగదు అందించి తన విద్యుక్తధర్మంతో పాటు మాన వత్వాన్ని చాటుకున్నారో సచివాలయ ఉద్యోగి. తొట్టంబేడు మండలం బోనుపల్లి దళితవాడకు చెందిన గంధం శంకరయ్య తీవ్ర అనారోగ్యానికి గురికావడంతో ఈ నెల 30వ తేదీన తిరుపతి రుయా అత్యవసర వైద్య విభాగంలో చికిత్స పొందుతున్నాడు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 31వ తేదీనే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ నగదును యుద్ధ ప్రాతిపదికన బట్వాడా చేయడంతో ఆస్పత్రిలో ఉన్న శంకరయ్య అందుకోలేకపోయారు. దీంతో సచివాలయ ఉద్యోగి ఈ.లక్ష్మణ్ కుమార్(వీఎఎ) సోమవారం నేరుగా తిరుపతి రుయాకు వెళ్లి ఐసీయూలో చికిత్స పొందుతున్న శంకరయ్యకు పింఛన్ అందించారు.

'కాల్ యువర్ కమిషనర్'ను అమలు చేయండి: సిపిఎం

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: తిరుపతి ప్రజల సమస్యల పరిష్కారం కోసం కాల్ యువర్ కమిషనర్‌ను మళ్లీ పునరుద్ధరించాలని, తిమ్మి నాయుడుపాలెం పంచాయతీ పరిధిలో సర్వే నంబర్ 84 ఉండే పాన్ చెరువు ఆక్రమణలు తొలగించాలని తోపుడుబండ్ల వ్యాపారస్తుల కు గుర్తింపు కార్డులు ఇచ్చి అక్రమ గేటు వసూలు నిలిపివేయాలని సిపిఎం తిరుపతి నగర కార్యదర్శి టి సుబ్రహ్మణ్యం కమిషనర్‌కు సోమవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాల్ యువర్ కమిషనర్ కార్యక్రమం నిలిపివేయడం వల్ల పలు సమస్యలు చెప్పుకోలేకపోతున్నామని గతంలో వాటిని అమలు చేసేవారని ఇప్పుడు అమలు చేయడం లేదన్నారు. కమిషనర్ పరిశీలించి ఈ కార్యక్రమాన్ని మళ్లీ ప్రారంభించేలా చూడాలన్నారు. చెరువు కబ్జాల గురైందని అక్కడ ఉన్న ఆక్రమణలు తొలగించి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. కమిషనర్ మౌర్య సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి సభ్యులు కే వేణుగోపాల్, పి బుజ్జి, పి చిన్న నగర్ కమిటీ సభ్యులు ఎం నరేంద్ర, ఎండి శ్రీనివాసులు, ఆర్ మల్లికార్జునరావు, నాయకులు ఎం రాజు, పార్థసారధి రెడ్డి పాల్గొన్నారు.

వైఎస్ఆర్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని తిరుపతి ఎంపి మద్దెలచెరువు గురుమూర్తి, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చిన్నగొట్టిగల్లులో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వైఎస్ఆర్ సేవలు మరువలేనివాని ఈ సందర్భంగా వారు ప్రశంసిం చారు.

తిరుపతి డెస్క్: ఏర్పేడు మండల కేంద్రంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి ఏర్పేడు మండల వైసిపి కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు సర్పంచ్ శివయ్య, ముసలిపేడు సర్పంచ్ రాఘవరెడ్డి పాల్గొన్నారు.

ఓజిలి : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని మండల ఓజిలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గడ్డం అరుణా రెడ్డి,వైస్ ఎంపీపీ లెక్కల ప్రసాద్ నాయుడు,మహిళా అధ్యక్షురాలు పాకనాటి ప్రవీణ ,ఎంపీటీసీ రఘు రామరాజు, వైసీపీ నాయకులు వైఎస్ఆర్‌కు ఘన నివాళులర్పించారు.

వరదయ్యపాలెం: వైసిపి మండల కన్వీనర్ నాయుడు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బస్ స్టాండ్ సమీపంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు , కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

గూడూరు టౌన్ : ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ శాంతినగర్ వద్ద వైఎస్ఆర్ విగ్రహానికి నాయకులతో కలిసి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి యామిని, నాయకులు మల్లు విజయకుమార్ రెడ్డి , బత్తిని విజయకుమార్, బొమ్మిడి శ్రీనివాసులు, మీరారెడ్డి పాల్గొన్నారు.

బుచ్చినాయుడు కండ్రిగ: వైసిపి సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూక తోటి రాజేష్, వైసిపి తాడిపత్రి నియోజకవర్గ పరిశీలకుడు, మాజీ జెడ్పిటిసి బీరేంద్ర రాజు ఆధ్వర్యంలో వైఎస్ఆర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

కోట : వైసీపీ మండల కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కోట మండలంలోని కోట క్రాస్ రోడ్డు వద్ద వున్న వైఎస్ఆర్ విగ్రహానికి భారీ సంఖ్యలో స్థానిక వైసీపీ నాయకులు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. కర్లపూడి పంచాయతీ కార్యాలయం వద్ద వైఎస్ఆర్ విగ్రహానికి సీనియర్ వైసీపీ నాయకులు సన్నారెడ్డి చెంచు రాఘవరెడ్డి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

డక్కిలి: డక్కిలి వెలంపల్లి రోడ్ సెంటరు వద్ద వైఎస్ఆర్ విగ్రహం వద్ద సోమవారం ఆ పార్టీ నాయకులు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు, బిస్కెట్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతల శ్రీనివాసరెడ్డి, పి జగన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

సత్యవేడు: స్థానిక వైఎస్ఆర్ విగ్రహానికి సత్యవేడు కాంగ్రెస్ సమన్వయకర్త బాల గురువం బాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షులు రఘు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్ : దిగువ కనకంపాలెంలో వైసిపి నాయకులు రాకేష్ కిరణ్, ఆధ్వర్యంలో సత్యవేడు వైసిపి ఇన్‌ఛార్జి నూక తోటి రాజేష్ సమక్షంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో దిగువ కనకంపాలెం వైసిపి నాయకులు పాల్గొన్నారు.

తడ: తడ కండ్రిగ పంచాయతీ, బోడిలింగాలపాడు సర్కిల్ వద్ద వున్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఆ పార్టీ నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కన్వీనర్, తడ సర్పంచ్ ఆర్ముగం, తడ మండల పార్టీ నాయకులు, శశి, మురుగన్ రెడ్డి పాల్గొన్నారు.

రామచంద్రపురం(చంద్రగిరి): చంద్రగిరి, తిరుపతి రూరల్, పాకాల మండలాల్లో మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి తనయుడు హర్షిత్ రెడ్డి వైయస్ రాజశేఖర్ రెడ్డి కి పాలాభిషేకం చేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.